ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 30.8 కనిష్ఠం 16.2
ఆదిలాబాద్ జిల్లా వార్తలు
5
శుక్రవారం 17 జనవరి 2025




# కొత్త పథకాలపై ఆశలు!

- వివిధ పథకాల అమలుకు క్షేత్రస్థాయిలో పరిశీలన
- ఈనెల 26 నుంచి ఒకేసారి నాలుగు పథకాల అమలు
- వ్యవసాయ, రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు బిజీ బిజీ
- గ్రామాల బాట పట్టిన కలెక్టర్ ఉన్నతాధికారులు



ఆదిలాబాద్, జనవరి16 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీంతో కొత్త పథకాలపై ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి. జనవరి 16 నుంచి 20 వరకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నారు. 20 నుంచి 24వరకు గ్రామసభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను గుర్తిస్తారు. 25 వరకు సర్వేవివరాలను ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను పూర్తి చేస్తారు. జిల్లాలో 18 మండలాల పరిధిలో 473 గ్రామపంచాయతీలు ఉండగా ఆదిలాబాద్ మున్సిపల్ పరిధిలో 49 వార్డులు ఉన్నాయి. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు కరెంటు ఫ్రీ, ఆరోగ్య శ్రీ పరిమితి పెంపు లాంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోంది. అలాగే పంటల రుణమాఫీ ప్రక్రియను దాదాపుగా పూర్తి చేసింది. త్వరలోనే మరో నాలుగు పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం మొదలుపెట్టింది. ముఖ్యంగా రైతు భరోసా, కొత్తరేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఈనెల 26 నుంచి అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నహాలు చేస్తోంది. అయితే ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారుల కల నెరవేరనుంది. అలాగే ఎలాంటి ఆధారం లేని నిరుపేద కూలీలకు ఆర్థిక సహాయం అందనుంది. ఫిబ్రవరి మాసంలోనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే అవకాశం ఉండడంతో ప్రభుత్వం ఆగమేఘాల మీద సంక్షేమ పథకాలఅమలుకు ప్రయత్నాలు చేస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సర్వేను పకడ్బందీగా పారదర్శకంగా చేపట్టేందుకు కలెక్టర్‌తో పాటు పలు ఉన్నతాధికారులు గ్రామాల బాట పడతున్నారు.

**ముహూర్తం ఫిక్స్..**

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాలుగు సంక్షేమ పథకాలను ఒకేసారి ప్రారంభించేందుకు ముహూర్త ఖరారుచేసింది. జనవరి 26 నుంచి నాలుగు పథకాలను అమలు చేయనుంది. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనుంది. జిల్లాలో 1,97,448 ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తులు రాగా, 1,88363 దరఖాస్తులు ఇందిరమ్మ ఇండ్లకు అర్హులుగా అధికారులు గుర్తించారు. త్వరలోనే సూపర్ చెక్ చేసి లబ్ధిదారుల జాబితాను ఫైనల్ చేస్తారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న కొత్త రేషన్ కార్డుల ప్రభుత్వం సిద్ధమైంది. ప్రజా పాలన దరఖాస్తుల ఆధారంగా జిల్లాలో 18326 మంది లబ్ధిదారులను గుర్తించి క్షేత్రస్థాయిలో సర్వేను చేపడుతున్నారు. వార్షిక ఆదాయం 1.50 వేలు 7.30 ఎకరాల లోపు భూమిని కలిగి ఉన్న వారు కొత్త రేషన్ కార్డులకు అర్హులుగా గుర్తిస్తారు. ఎలాంటి లేని నిరుపేద కూలీలకు ఆర్థిక సహాయాన్ని అందించేందుకు కొత్తగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయనున్నారు. ఈ పథకం కింద ఏడాదికి 12 వేల నగదును అందిస్తారు. జిల్లాలో 77,459 మంది నిరుపేద కూలీలు ఉన్నట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. అలాగే రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని అందించేందుకు జిల్లాలో 1.62 వేల పట్టాదార్ పాస్ పుస్తకాల ఆధారంగా సర్వేను చేపడుతున్నారు.

**అధికారులంతా సర్వే బాట..**

జనవరి 26 నుంచి 4 పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే జిల్లాకలెక్టర్లతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కలెక్టర్‌లు బాధ్యత తీసుకోవాలని సూచించారు. దీంతో జిల్లాస్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించుకొని పథకాల అమలుకు ఫీల్డ్ వెరిఫికేషన్‌కును చేపడుతున్నారు. ముఖ్యంగా పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు సర్వే విధులతో బిజీబిజీగా మారిపోయారు. సర్వే విధలతో సంబంధిత అధికారులు కార్యాలయాల్లో అందుబాటులో ఉండడం లేదు. ముఖ్యంగా గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిపోవడంతో పాలన అస్తవ్యస్తంగా మారుతోంది. అదనపు విధులతో ఏమీ చేయలేని పరిస్థితి ఉందని గ్రామ కార్యదర్శిలు వాపోతున్నారు. శాఖ పరమైన పనులు ముందుకు సాగకపోవడంతో కొంత ఇబ్బందికర పరిస్థితి ఏర్పడుతుంది. జనవరి 26 వరకు మండల, గ్రామస్థాయి అధికారులు అందుబాటులో ఉండరని జిల్లా ఉన్నతాధికారులే స్పష్టంగా చెబుతున్నారు.

**సర్వేపై పక్కా పర్యవేక్షణ**

పథకాల అమలుకు చేపడుతున్న సర్వేపై జిల్లా ఉన్నతాధికారులు పకడ్బందీగా పర్యవేక్షణ చేపడుతున్నారు. ముఖ్యంగా కలెక్టర్ రాజార్షిషా విస్తృతంగా గ్రామాల్లో పర్యటిస్తూ క్షేత్రస్థాయిలో చేపడుతున్న సర్వే తీరును పరిశీలిస్తున్నారు. అధికారులకు సలహాలు సూచనలు అందిస్తున్నారు. ఈనెల 26 వరకు జిల్లా కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్, జడ్పీ సీఈఓ, జిల్లా పంచాయతీ అధికారి డీఆర్డీఏ పీడీ, మున్సిపల్ కమిషనర్‌తోపాటు పలువురు జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో ఫీల్డ్‌సర్వేను పరిశీలిస్తున్నారు. క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న సమస్యలను అధిగమిస్తూ ఎప్పటికప్పుడు సర్వే నివేదికను జిల్లా (తరువాయి 6వ పేజీలో)



రాయిగూడలో ఇందిరమ్మ ఇళ్ల సూపర్‌చెక్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

## సర్వే పారదర్శకంగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షిషా

సిరికొండ, జనవరి16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుంచి నాలుగు కొత్త పథకాలు అమలు చేయనున్న నేపథ్యంలో రైతుభరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల సర్వేను క్షేత్రస్థాయిలో సర్వేని పకడ్బందీగా చేపట్టి గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని కలెక్టర్ రాజార్షిషా అధికారులకు సూచించారు. గురువారం జిల్లాలోని సిరికొండ మండల కేంద్రంతోపాటు రాయిగూడ, కొండాపూర్, పొన్న గ్రామాల్లో పర్యటించి సంబంధితశాఖల అధికారులు చేపట్టిన రైతుభరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల సూపర్‌చెక్‌ల క్షేత్రస్థాయి పరిశీలన చేసి, అధికారులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 21నుంచి చేపట్టనున్న గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈజాబితా ద్వారా ఇందిరమ్మ ఆత్మీయభరోసా కింద అర్హులైన కుటుంబాలకు ఏడాదికి రూ.12వేలు అందించనున్నట్లు చెప్పారు. అలాగే రైతుభరోసా పథకానికి అర్హులైనవారి జాబితా తయారు చేయాలని, సాగుకు యోగ్యం కాని భూములు, గుట్టలు, నివాసాలు కలిగిన ఇతర భూములు, వెంచర్లు, భూసేకరణ కింద తీసుకున్న సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు, రహదారుల కోసం తీసుకున్న భూముల వివరాలు జాబితాలో ఉండకూడదని తెలిపారు. రేషన్‌కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుదారుల పూర్తివివరాలను నమోదుచేయాలని, గ్రామీణప్రాంతాల్లో నివసించే వారి వార్షిక ఆదాయం రూ.లక్షా 50వేలు, పట్టణ ప్రాంతాలలో నివసించే వారికి రూ.2లక్షలకు మించి ఉండకూడదని తెలిపారు. రేషన్‌కార్డులలో పేర్ల తొలగింపులు, కొత్తపేర్లను చేర్చడం వంటివి కూడా చేయాల్సి ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్, మండల ప్రత్యేకాధికారి ఫణీందర్, ఎంపీడీవో రవీందర్, తహసీల్దార్ తుకారాం, ఏఓ శ్రద్ధారాణి, ఎంపీవో సంతోష్, ఏఈవోలు ప్రవీణ్, దీపక్, రోష్నీ, తదితరులు ఉన్నారు.

**ఆదిలాబాద్ రూరల్:** ఇందిరమ్మ సర్వే పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం వార్డు నెంబర్4 అనుకుంటలో కలెక్టర్ రాజర్షిషా ఆకస్మిక తనిఖీచేశారు. రేషన్‌కార్డుల వెరిఫికేషన్‌కు ప్రక్రియను, ఇందిరమ్మ ఇళ్ల సూపర్ చెక్‌ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అక్కడ ప్రజలు విన్నపాలను నివృ తంచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సివిఎన్ రాజు, డీఇఎస్ఓ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఇంజనీర్ తిరుపతి, వార్డు అధికారులు పాల్గొన్నారు.



పొన్న గ్రామంలో రేషన్ కార్డుల సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్



లోగోను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్

ఉట్నూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆదిలాబాద్ విభాగానికి సంబంధించిన లోగోను ఆయన ఆవిష్కరించారు. చాలామంది విద్యార్థులు అదేవిధంగా యువతీ, యువకులు తమకంటూ ఒక ప్రత్యేకమైన లక్ష్యం లేకుండా సమాజంలో పెడదారి పడుతున్నారన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాల వైపు పయనించాలంటే నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పర్చుకోవాలని ఆయన సూచించారు. చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత విలువలను అలవర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రూపును ఆదిలాబాద్ ఆయన ప్రశంసించారు. హాస్టళ్లు, స్కూల్స్, కాలేజీల్లో ప్రేరణ తరగతులు నిర్వహించి విద్యార్థులకు దిశా నిర్దేశం చేయాలన్నారు.విద్యార్థుల ఉన్నతికి ప్రేరణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ అధ్యక్షుడు గోడం వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శి మధుకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి కృష్ణ, విజయ భాస్కర్, మధుకర్, సాయి పాల్గొన్నారు.

## 20న ఉట్నూర్ ఐటీఐలో ప్రధాన మంత్రి జాతీయ శిక్షణ మేళా

ఉట్నూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఈనెల 20న ఉట్నూర్ మండల కేంద్రంలోని గిరిజన ప్రభుత్వ ఐటీఐలో ప్రధాన మంత్రి జాతీయ శిక్షణ మేళా నిర్వహించడం జరుగుతుందని ఐటీఐ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. ఈ మేళా ఐటీఐ పూర్తిచేసిన అభ్యర్థులకు శిక్షణ, ఉపాధి అవకాశాలను కల్పించడానికి విశేషంగా ఆహ్వానించబడిందని తెలిపారు. ఐటీసీ ఫుడ్ డివిజన్ (హైదరాబాద్), ఎల్‌జి హూప్ హైదరాబాద్ ఎల్అండ్‌టీ (పూణే) వంటి ప్రముఖ కంపెనీలు ఈ మేళాలో పాల్గొనబోతున్నాయని పేర్కొన్నారు. ఈ మేళాలో పాల్గొనదల్చిన ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులు తమ పేరును ముందుగానే నమోదు చేసుకోవడం తప్పనిసరి గూగుల్ ఫారం లింక్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. అభ్యర్థులు మేళాకు రాగానే పేర్కొన్న ధృవపత్రాలను తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. ఐటీఐ పాస్ సర్టిఫికెట్, 10వ తరగతి మెమో, ఆధార్‌కార్డ్, అప్రెంటీస్ రిజిస్ట్రేషన్ జిరాక్స్ కాపీతో www.apprenticeshipindia.gov.inలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు హాజరుకావాలని తెలిపారు. 20న ఉదయం 10 గంటలకు చేరుకోవాలని పేర్కొన్నారు. అభ్యర్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణ పొందే, ఉపాధి పొందే అద్భుతమైన అవకాశం కల్పిస్తున్నారని చెప్పారు. ఐటీఐ పూర్తి చేసినవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరింత సమాచారం కోసం ఉట్నూర్ గిరిజన ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టిపెట్టాలి

ఆదిలాబాద్‌రూరల్, జనవరి16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి పెట్టడం మానుకుని ఫ్లెక్సీలపై దృష్టి పెట్టడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ మైనార్టీ సెల్ నాయకులు సాజిదొద్దీన్ విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ మంత్రి జోగు రామన్న రూ.వేలకోట్లతో ఆదిలాబాద్ అభివృద్ధిని చేసి చూపించిన ఘనత ఆయనకు దక్కిందన్నారు. ప్రజా పాలన పేరుతో 200 యూనిట్లు కరెంటు ఇళ్ల పంపిణీ వృద్ధుల పించన్‌లు, రేషన్ కార్డులపై దృష్టి సారించాలన్నారు. నేడు కాంగ్రెస్ నాయకులు బీజేపీ నాయకులు వారి తో పాటు ప్రభుత్వ యంత్రాంగం మొద్దు నిద్రపోతుందన్నారు. ఆదిలాబాద్ కు తలమానికంగా ఉన్న ఆదిలాబాద్ కమాన్‌కు కంది శ్రీనివాస్‌రెడ్డి ఫ్లెక్సీని తలగించి అభివృద్ధిని మూసివేయడం సిగ్గుచేటు అన్నారు. కలెక్టర్ కార్యాలయం ముందు గేటు విరిగిపడిపోయి ఉన్నా ప్రభుత్వ యంత్రాంగం అక్కడ దృష్టి సారించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఆదిలాబాద్ కమాన్‌కు కట్టిన కాంగ్రెస్ ఫ్లెక్సీలను తొలగించకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అలాగే కలెక్టరేట్ కార్యాలయ గేట్లు కూడా పునరుద్ధరించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో చందాల రాజన్న, దమ్మాపాల్, తన్వీసర్, బుట్టి శివ, సంతోష్, ఐయాబ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ మైనార్టీ సెల్ నాయకులు

## ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం ఏర్పాటు

బోథ్, జనవరి16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కౌటా(బీ) గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. జిల్లాప్రధాన కార్యదర్శి పాలెపు గణేష్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర నాయకులు కుడాల స్వామి, జిల్లా నాయకులు అనెపాగ అశోక్, కారం రవి ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడిగా పాలెపు గంగయ్య, ఉపాధ్యక్షులుగా పర్ల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం గంగాధర్, కార్యదర్శిగా పునకంటి జైపాల్, సంయుక్త కార్యదర్శిగా జొన్నల సాయన్న, ప్రచార కార్యదర్శిగా నల్ల హరికాంత్, కోశాధికారిగా అడ్డాల జ్ఞానేశ్వర్‌ను ఎన్నుకున్నారు. వీరితో పాటు మరో పదిమంది కార్యవర్గ సభ్యులు ఉండగా గౌరవ సలహాదారుగా కొంకటి గంగాధర్, దూలూరి నారాయణ, బొప్పారపు గంగయ్యలను నియమించారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు సన్మానం

ఆదిలాబాద్ రూరల్, జనవరి16 (ఆంధ్రజ్యోతి): ఇటీవల విడుదలైన పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారికి యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. 30 మంది యాదవ యువతి యువకులు వివిధ పోస్టులలో ఎంపిక అయ్యారు. కాగా వారికి యాదవ సంఘం జిల్లా నాయకులు వారిని సన్మానించి మాట్లాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కృషి పట్టుదలతో శ్రమిస్తే ఏదైనా సాధించవచ్చిని అన్నారు. రాబోవు నోటిఫికేషన్‌లలో ఎత్తున ప్రణాళిక బద్ధంగా చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. రోజుల్లో నిరుద్యోగ అభ్యర్థులకు పోటీ పరీక్షల సన్నద్ధం కోసం గ్రంథాలయం సైతం ఏర్పాటు చేస్తామని వక్తలు తెలిపారు. కార్యక్రమంలో యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి అసుర హన్మాండ్లు యాదవ్, గౌరవ అధ్యక్షులు నారాయణ యాదవ్, మహేందర్ యాదవ్, రాజు యాదవ్, మంచాల మల్లయ్య యాదవ్, భీమన్న యాదవ్, నవీన్ యాదవ్, ప్రఫుల్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, రవికాంత్ యాదవ్ పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడపొద్దు




వాహనదారులకు కరపత్రాలను అందజేస్తున్న దృశ్యం




భోరజ్‌లో అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

జైనథ్, జనవరి16 (ఆంధ్రజ్యోతి): వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడుపొద్దని నేషనల్ హైవే పీఆర్‌ఓ కెసర్‌సింగ్ అన్నారు. 2025 జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గురువారం మండలంలోని భోజ్ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ వాహనదారులకు అవగాహన కల్పించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, జాబ్రా క్రాసింగ్‌కు సంబంధించిన ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని వివరించారు. నిర్లక్ష్యంగా వాహనం నడిపి తమ భవిష్యత్తుతో పాటు తమపై ఆధారపడిన కుటుంబాలను జీవితాలను నాశనం చేయొద్దని అన్నారు. పలు అంశాలపై వాహనదారులకు కరపత్రాలను అందజేసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈపీఎల్ సిబ్బంది ఎస్.విఠల్, సురేష్, డీవీఆర్ వెంకన్న, ఏఈపీఎల్ సిబ్బంది భోరజ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## డయల్ డీఎం కార్యక్రమానికి విశేష స్పందన

ఆదిలాబాద్‌రూరల్, జనవరి16 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ ఆర్టీసీ డిపోలో గురువారం నిర్వహించిన డయల్ డీఎం కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని డిపో మేనేజర్ కే.కల్పన తెలిపారు.భీంపూర్ మండలం కరంజి రూట్‌లో గుబిడి వరకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. బేలకు ఎక్స్‌ప్రెస్‌బస్ సౌకర్యం కల్పించాలని, గుడిహత్నూర్ బస్టాండ్‌లో రద్దీకి అనుగుణంగా సెక్యూరిటీని నియమించాలని ఫిర్యాదులు వచ్చాయన్నారు. అన్ని ఫిర్యాదులను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

బోథ్, జనవరి16 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వంజరి సంతోష్ కుమారుడుతోపాటు ఇప్ప పోతారెడ్డి, లింగంపల్లి రమేష్‌లు మృతి చెందడంతో వారి కుటుంబాలను మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ పరామర్శించారు. అంతేగాక వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు లింగంపల్లి రమేష్ కుటుంబానికి 5వేల ఆర్థిక చేయూతనిచ్చారు. అంతేగాక మృతుని కుమార్తె చదువు మధ్యలో ఆగిపోవడంతో ఆమెను చదివించేందుకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని మాజీ ఎంపీపీ భరోసా ఇచ్చారు. ఆయనవెంట మాజీ సర్పంర్ల సంఘం అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, సురేందర్‌యాదవ్, రైతు నాయకులు బొడ్డు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు అల్లకొండ ప్రశాంత్ ఉన్నారు.

## రాంనగర్‌ను అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే

బోథ్, జనవరి16 (ఆంధ్రజ్యోతి): సాంగ్వి గ్రామ పంచాయతీ పరిధిలోని మారుమూలన ఉన్న రాంనగర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ గ్రామస్థులకు భరోసాఇచ్చారు. గ్రామం నుంచి బీఎస్ఎఫ్ బార్డర్ సెక్యూరిటీ ఫోర్సుకు ఎంపికైన మీనాక్షిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీనాక్షి నేటి యువతకు ఆదర్శమన్నారు. గ్రామం విడిచి వేరే జిల్లాలకు వెళ్లాలంటే భయపడుతున్న ఈరోజుల్లో మహిళగా ఇతర రాష్ట్రాల్లో బీఎస్ఎఫ్‌లో శిక్షణ పొందేందుకు వెళ్లడం అభినందనీయమన్నారు. ఏడాది లోపు గ్రామానికి బీటీ రోడ్డు వేయించి అన్నివసతులను కల్పిస్తామని గ్రామస్థులకు చెప్పారు. గ్రామస్తులు తమ గ్రామంలో ఏర్పాటు చేయాలని కోరగా అందుకు ఎమ్మెల్యే త్వరలోనే హైమాస్ లైట్లను ఏర్పాటు చేస్తామని గ్రామస్థులకు సూచించారు.

## బీజేపీ అధ్యక్షుడికి సన్మానం

ఆదిలాబాద్ రూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : ఆదిలాబాద్ మండల బీజేపీ అధ్యక్షుడిగా బంతిపెల్లి దయాకర్ ఇటీవలే ఎన్నికయ్యారు. కాగా వాన్వట్ గ్రామస్థులు తమ గ్రామం నుంచి బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన దయాకర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మహేందర్, శంకర్, మాదోరావు, శ్రీకాంత్, రాకేష్, భుజంగ్‌రావ్, ఊశన్న, శంకర్, దేవిదాస్, భీంరావు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరపాలి

● తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్



సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్

ఇంద్రవెల్లి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రేషన్‌కార్డుల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరపాలని తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని బుద్ధనగర్ కాలనీలో రేషన్‌కార్డుల లబ్ధిదారుల ఎంపిక సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తరేషన్‌కార్డుల లబ్ధిదారుల ఎంపికను ఈనెల 20 వరకు గ్రామాల్లో పకడ్బందీగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, ఎంపీవో జీవన్ రెడ్డి, పంచాయతీ ఈవో సంజీవ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

● ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ చంద్రమౌళి



జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ చంద్రమౌళి

ఇంద్రవెల్లి, జనవరి16 (ఆంధ్రజ్యోతి): నాగోబా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ ఈఈ చంద్రమౌళి సూచించారు. గురువారం మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో ఈనెల 28న మెస్రం వంశీయులు మహాపూజతో నిర్వహించే జాతర ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, ఇతర సదుపాయాలపై తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ భానుకుమార్ తదితరులున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న సభ్యులు

మావల, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఇటీవల విడుదలైన పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారికి యాదవ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని యాదవసంఘ భవన్‌లో ఘనంగా సన్మానించారు. 30 మంది యాదవ యువతి యువకులు వివిధ పోస్టులలో సెలెక్ట్‌అయ్యారు. కాగా వారికి యాదవ సంఘం జిల్లా నాయకులు వారిని సన్మానించి మాట్లాడారు. కృషి పట్టుదల ఉంటే యువత ఏదైనా సాధిస్తుందన్నారు. రాబోవు నోటిఫికేషన్‌లలో యువత ప్రణాళిక బద్దంగా చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. రాబోవు రోజుల్లో నిరుద్యోగ అభ్యర్థులకు పోటీపరీక్షల సన్నద్ధం కోసం గ్రంథాలయం సైతం ఏర్పాటు చేస్తామని వక్తలు తెలిపారు. కార్యక్రమంలో యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి అసుర హన్మాండ్లు యాదవ్, గౌరవ అధ్యక్షులు నారాయణ యాదవ్, మహేందర్ యాదవ్, గొర్ల రాజు యాదవ్, మంచాల మల్లయ్య యాదవ్, బీమన్న యాదవ్, నవీన్ యాదవ్, ప్రఫుల్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, రవికాంత్ యాదవ్ పాల్గొన్నారు.

# పెళ్లి బస్సు, కారు ఢీ : ఒకరికి తీవ్రగాయాలు

● ప్రమాదంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు శ్రమించిన పోలీసులు



క్షతగాత్రుడిని బయటకు తీస్తున్న పోలీసులు

మామడ జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రాయదారి గ్రామ సమీపంలో పెళ్లిబస్సు కారు ఢీకొట్టడంతో ఒకరికి గాయాలు అయ్యాయి. స్థానికులు పోలీసులు తెలిపిన ప్రకారం ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో కడెం మండలానికి పెండ్లికి వెళుతున్న బస్‌ఢీకొనగా మామడ నుండి నిర్మల్ వైపు వెళుతున్న ప్రైవేట్ వాహన డ్రైవర్ కాండ్లి గ్రామానికి చెందిన మల్లేష్ తన వాహనంలో ఇరుక్కుపోవడంతో సోన్ సిఐ నవీన్‌కుమార్, మామడ ఎస్‌ఐ సందీప్‌ఆధ్వర్యంలో ఎంతో శ్రమించి క్షతగాత్రుడిని తీసీహుటాహుటిన డ్రైవర్ మల్లేష్‌ను అంబులెన్స్‌లో నిర్మల్ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం ప్రైవేట్‌బస్సులో ఉన్న ప్రయాణికుల కోసం ఆర్టీసీ బస్సులో కడెం మండలానికి పంపినట్లు సౌండ్ సిఐ నవీన్‌కుమార్ ఎస్‌ఐ సందీప్ సుమలత ఆర్‌ఐలు రమేష్ ఆర్‌ఎస్‌ఐ రవి కుమార్‌ఉన్నారు.

# రైతుభరోసా సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

● తహసీల్దార్ కలీం

నేరేడిగొండ, జనవరి16 (ఆంధ్ర జ్యోతి): రైతుభరోసా సర్వేను పకడ్బందీగా చేపట్టాలని తహసీల్దార్ కలీం అన్నారు. గురువారం మండలంలోని వాంకిడి, కోర్టికల్, రోల్ మామడ, శంక రాపూర్, కుమారి గ్రామాల్లో వ్యవసాయశాఖ మండల అధికారి కృష్ణవేణితో కలిసి సర్వే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రైతుభరోసా అమలు చేయనున్నారు. దీనికింద రెండు విడతల్లో కలిపి ఎకరాకు ఏడాదికి రూ.12వేలు ఆర్థిక సాయాన్ని డీబీటీ పద్ధతిలో అందించనున్నారు. భూ భారతి (ధరణి) పోర్టల్‌లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా పట్టాదారులకు రైతు భరోసా సహాయం అందించనున్నారు. వ్యవసాయ యోగ్యం కాని భూములను రైతు భరోసా నుంచి తొలగించి, భూ భారతి (ధరణి)లో పోర్ట ల్‌లో నమోదై ఉన్న వ్యవసాయానికి యోగ్యం కాని భూము లను గుర్తించాలన్నారు. రెవెన్యూ గ్రామం వారీగా ఈ వ్యవసాయ యోగ్యం కాని భూముల జాబితాను తయారు చేయాల న్నారు. జాబితాను గ్రామసభలో ప్రదర్శించి, చదివి వినిపించి తరువాత ఆమోదిస్తా మన్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌ఐ నాగోరావు, సీనియర్ అసిస్టెంట్ మీరాబాయి, వ్యవసాయ విస్తీర్ణాధికారులు సౌజన్య, శశికాంత్, అపర్ణ, జైపాల్, గజేందర్, రైతులు ఉన్నారు.

## స్మశాన వాటికను మంజూరు చేయండి



సిరికొండలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు

సిరికొండ, జనవరి 16(ఆంధ్రజ్యోతి): సిరికొండ గ్రామానికి స్మశాన వాటికను మంజూరు చేయాలని కోరుతూ గ్రామస్తులు జిల్లా కలెక్టర్ రాజార్షి షాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పెంటన్న మాట్లాడుతూ గ్రామంలో ఒకే స్మశాన వాటిక ఉండడంతో ప్రజలకు తుది మజిలీకి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో కలెక్టర్ సానుకూలంగా స్పందించి స్మశాన వాటిక నిర్మాణం కోసం వారం రోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అలాగే ఉర్దూ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని తెలపడంతో త్వరలోనే తమ సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఒరగంటి పెంటన్న, తోకల చందు, రోహిదాస్, బొడ్డు దత్తు, గోర్బండ్ బాలాజీ, తదితరులు ఉన్నారు.

## ఐఎఫ్‌టీయూ విలీన సభను జయప్రదం చేయండి

ఖానాపూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 18వ తేదీన కొత్తగూడెంలో నిర్వహించనున్న ఐఎఫ్‌టీయూ విలీన రాష్ట్రసభను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు సునారికారి రాజేష్ పిలుపునిచ్చారు. గురువారం ఖానాపూర్‌లోని విశ్రాంతి భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

## కానిస్టేబుల్‌ను ఢీకొట్టిన స్కూటీ

నిర్మల్ రూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని విశ్వనాథ్‌పేట్ గండి రామన్న సాయిబాబా మందిరం దగ్గర విధుల్లో ఉన్న కానిస్టేబుల్‌ను స్కూటీతో ఢీకొట్టినట్లు రూరల్ ఎస్సై జి. లింబాద్రి తెలిపారు. వాహనాలను ఏఎస్సై దేవేందర్ గౌడ్, కానిస్టేబుళ్లు రాజ్ కుమార్, రమేష్‌లు తనిఖీలు నిర్వహిస్తుండగా ఆదిలాబాద్ వైపు నుంచి నిర్మల్ వైపునకు అజాగ్రత్తగా, అతివేగంగా వస్తున్న స్కూటీ తనిఖీ చేస్తున్న కానిస్టేబుల్ రమేష్‌కు ఢీకొట్టగా అతడు కింద పడిపోగా ముఖానికి బలమైన గాయాలయ్యాయని, ప్రమాదానికి కారణమైన డ్రైవర్ అక్కడి నుంచి పారిపోయాడని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బీజేఎల్పీ నేతను కలిసిన బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి

నిర్మల్ రూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం రోజు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా ఉమ్మడి ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల పట్టభద్రులు బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి కలిసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మె రాజు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్‌లో ఉచిత పశు వైద్య శిబిరం

నర్సాపూర్(జి), జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తిమ్మాపూర్‌లో ఉచిత పశు గర్భకోశ చికిత్స శిబిరంలో జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డా. హైమద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశవాళీ పశువులు ఎదకు వచ్చినప్పుడు గోపాలమిత్రకు తెలియజేయాలన్నారు. కృత్రిమ గర్భధారణతో మేలు రకం సంతతి ఉత్పత్తి చేయొచ్చన్నారు. శిబిరంలో 26 గర్భకోశ చికిత్సలు, 43 దూడలకు నట్టల నివారణ టీకాలు వేసినట్లు పశువైద్య అధికారి డా. షేక్ ముక్తార్, గోపాల్, సందీప్ రెడ్డి, భూపతి తెలిపారు.

## కొత్త పథకాలపై ఆశలు!

(5వ పేజీ తరువాయి)

ఉన్నతాధికారులకు అందజేస్తున్నారు. సంక్షేమ పథకాల సర్వే పూర్తయ్యే వరకు శాఖ పరమైన పనుల జోలికి అధికారులు వెళ్లడం లేదు. గత కొద్ది రోజులుగా నిరంతరంగా చేపడుతున్న సర్వేలతో పలు శాఖల అధికారులు సతమతమవుతున్నారు. పండుగ సెలవులను వదిలి కార్యాలయాలకే పరిమితమవుతున్నారు.

## వాఘాపూర్‌లో గ్రామసభ



వాఘాపూర్ గ్రామసభలో పాల్గొన్న తహసీల్దార్ వేణుగోపాల్

మావల, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వాఘాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా గ్రామసభను గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల తహసీల్దార్ వేణుగోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడానికి గ్రామసభల ద్వారా లబ్దిదారులను ఎంపిక చేస్తామన్నారు. అర్హులైన ప్రజలకు లబ్ది చేకూరేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో గంగారెడ్డి, భూపెల్లి శ్రీధర్, దుర్గయ్య, అమృత్ తదితరులు ఉన్నారు.

## ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడికి సన్మానం



శాలువాతో సన్మానిస్తున్న గ్రామస్తులు

నార్నూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : గిరిజనప్రాంత గాది గూడ మండలంలోని పూనగూడకు చెందిన సోయం మారుతికి ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడిగా పదవి ఇచ్చిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు రుణపడి ఉంటామని పూనగూడ గ్రామస్తులు అన్నారు. గురువారం గ్రామంలో గ్రామప్రజలు, ఆదివాసీ నాయకులు సోయా మారుతికి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకుడు పెందుర్ సంతోష్ మాట్లాడుతూ వాస్త వానికి ఒక్క ఇందిరమ్మ ఇండ్లున్న పేదవాడికి ఇలాంటి గౌరవ ప్రధానమైన పదవి ఇవ్వడమనేది చాలా అదృష్టకరమైన అంశం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం యువతరానికి ఎంత ప్రాముఖ్యత ఇస్తుంది నిదర్శనం. గతంలో ఉన్న అధికార ప్రభుత్వం ఏనాడు కూడా ఆదివాసుల పట్ల పని చేయలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఆదివాసులకు న్యాయం జరు గుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వారం రోజుల క్రితం జరిగిన ఆదివాసుల సమావేశంలో అనేక అంశాలపైన చర్చించి ప్రాంత వాసులకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆత్మీయ సమావేశంలో గ్రామ పటేల్ పెందుర్ రమేష్, మాజీ సర్పంచ్ ఆనంద్‌రావు, కిస్టు, తెలంగాణ రావు, కేశవరావు, గంగారాం, మోహన్, రవీందర్ కిషన్ పాల్గొన్నారు.

## సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

● ఖానాపూర్ తహసీల్దార్ శివరాజ్



తర్లపాడ్‌లో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎంపీడీవో

ఖానాపూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ ప్రభుత్వం అమలు లోకి తేనున్న నాలుగు సంక్షేమ పథకాలపై చేపట్టిన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఖానాపూర్ తహసీల్దార్ శివరాజ్, ఎంపీడీవో సునీతలు సిబ్బందిని ఆదేశించారు. గురువారం మండలంలోని తర్లపాడ్, సత్తెనపల్లి, సేవ్యానాయక్ తండా తదితర గ్రామాల్లో నిర్వహించిన సర్వేలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు, సలహాలను అందజేశారు. రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపికకై నిర్వహిస్తున్న ఈ సర్వేలో ఎటువంటి తప్పులు తలెత్తకుండా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి చిక్యాల రత్నాకర్ రావు, సర్వేయర్ కిషన్, ఉపాధి హామీ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే వాహనాలు సీజ్ చేస్తాం

● తహసీల్దార్ జానకి, ఎస్సై సుమలత

లక్ష్మణచాంద, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : ఎవరైనా సరే అక్రమంగా ఇసు క తరలిస్తూ పట్టుబడితే వాహనాలు సీజ్ చేస్తామని తహసీల్దార్ జానకి, ఎస్సై సుమలత హెచ్చరించారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను మండలంలోని పీచర గ్రామంలో గురువారం పట్టుకున్నారు. ఈ సందర్భంగా పై హెచ్చరికలు జారీ చేశారు. పట్టుకున్న ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

## ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



పసుపు పంటతో ఎమ్మెల్యే

నిర్మల్ అర్బన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : నిజామాబాద్ జిల్లా కేంద్రంగా కేంద్రీయ పసుపు బోర్డు ఏర్పాటుపై బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని కొనియాడారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ బోర్డు ఏర్పాటుతో రైతులకు గిట్టుబాటు దర లభిస్తుందని, రైతు ఇకపై ఈ బోర్డును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బోర్డు ఏర్పాటులో ఎంపీ ధర్మపురి అరవింద్ కృషికూడా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మె రాజు, తక్కల రమణారెడ్డి, ముత్యం రెడ్డి, మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, వెంకట్ రెడ్డి, నాయకులు వీరేష్, విలాస్, పోతన్న ఒడిసెల అర్జున్, అర్జున్, సాహెబ్ రావు, శ్రావణ్, రాజేశ్వర రెడ్డి, చంద్రకాంత్, తిరుమల చారి, దినేష్, విజయ్, కార్తీక్, సుంకరి సాయి, కొండాజీ శ్రావణ్, ఎల్లయ్య, లక్ష్మారెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై మల్లాపూర్‌లో యువకుడి ఆత్మహత్య



సిలారి సురేష్ (ఫైల్ ఫొటో)

లక్ష్మణచాంద, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన సిలారి సురేష్ (22) అనే యువకుడు మద్యానికి బానిసై పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకొని గురువారం మరణించాడు. ఎస్సై సుమలత తెలిపిన వివరాల ప్రకారం.. సిలారి సురేష్ ఐదునెలల క్రితం దుబాయ్ దేశం నుంచి వచ్చి వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడు. కొన్ని రోజుల నుంచి తాగుడికి అలవాటు పడి మతిస్థిమితం లేకుండా ప్రవర్తిస్తుండేవాడు. ఈనెల 13వ తేదీన సొంత వ్యవసాయ భూమిలో పని చేయడానికి వెళ్లి చేను లోనే పురుగుల మందు తాగడంతో చికిత్స నిమిత్తం మొదట నిర్మల్‌కు ఆ తరు వాత నిజామాబాద్‌కి తరలించారు. చికిత్స జరుగుతున్న సమయంలోనే పరిస్థితి విషమించి మరణించాడు. మృతుడి తల్లి సిలారి ముత్తవ్వ ఇచ్చిన ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె వివరించారు.

**మద్యం తాగొద్దన్నారని మరొకరు..**

**ఖానాపూర్ :** మద్యానికి బానిసై ఏ పని చేయకుండా తిరుగుతుంటే బతకడం ఎలా అని భార్య మందలిస్తే మనస్థాపం చెంది ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన కడెం మండలం మొర్రిగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపిన కథనం ప్రకారం... మండలంలోని మొర్రిగూడెం గ్రామానికి చెందిన సాధు రాజేందర్ (42) అనే వ్యక్తి ఇటీవల మద్యానికి బానిస అయ్యాడు. దీంతో ఉన్న అప్పులు తీర్చడం, కుటుంబ పోషణ భారమైన నేపథ్యంలో రాజేందర్ భార్య అనూష మద్యం సేవించవద్దని అతనికి అడ్డు చెప్పింది. దీంతో మనస్థాపం చెందిన రాజేందర్ ఈ నెల 13వ తేదీన రాత్రి గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు రాజేందర్‌ను ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. పరిస్థితి విషమంగా ఉండడంతో నిర్మల్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి రాజేందర్‌ను తరలించి చికిత్స చేయిస్తుండగా బుధవారం రాత్రి రాజేందర్ మృతి చెందాడు.

## పీఎం ఉచ్ఛతర్ శిక్షా అభియాన్ పనులు ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టాలి

భైంసా, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఉన్నత విద్య నాణ్యతను, ప్రాప్యతను పెంపొందింపచేసేందుకు గాను కేంద్ర ప్రభుత్వం పీఎం ఉషా పథకం ద్వారా మంజూరు చేసిన రూ.5 కోట్ల నిధులతో చేపట్టే పనులు త్వరితగతిన ప్రారంభమయేల్యా చర్యలు తీసుకోవాలని భైంసా గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్యాపక బృందం ముథోల్ ఎమ్మెల్యేపవార్ రామరావ్ పాటిల్‌కు విజ్ఞప్తి చేసింది. గురువారం కళాశాల ప్రిన్సిపల్ బుచ్చయ్య, వైస్‌ప్రిన్సిపల్ రఘునాథ్‌ల నేతృత్వంలో ఆధ్యాపక బృందం భైంసాలో ఎమ్మెల్యే రామరావ్‌తోబేటీ అయింది. నిధులతో పనులను చేపడితే కళాశాలలో చదువుకునే విద్యార్థులకు అధునిక సౌకర్యాలు, వసతులు సమకూరడమే కాకుండా డిజిటల్ విద్యాబోధన అందుబాటులోకి వస్తుందని వివరించారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే రామరావ్ పాటిల్ సంబంధిత శాఖాధికారులతో మాట్లాడి పీఎం ఉషా పథకం నిధులతో పనులు సత్వరమే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానని వెల్లడించారు. విద్యావ్యవస్థ మెరుగుదలకు, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి బాధ్యతాయుతతో కృషి చేయాలని అధ్యాపక బృందానికి సూచించారు.

## ఎస్‌టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నిర్మల్ రూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని డీసీసీ క్యాంప్ కార్యాలయంలో ఎస్‌టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్, డైరీని గురువారం డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమాల ద్వారా పాఠశాలల సౌకర్యాలు మెరుగుపడ్డాయని, పదోన్నతులు, నూతన నియామకం ద్వారా పాఠశాలలు బలపడ్డాయని, ఉద్యోగ విరమణ వయస్సు ప్రభుత్వం పెంచకూడదని, తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపాలని, పెండింగ్ బిల్లుల సమస్యలు పరిష్కరించేందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా స్పందించిన డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు సానుకూలంగా స్పందించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్. భూమన్న యాదవ్, టి. గంగాధర్, చొక్కారావు, బి. వెంకటేశ్వర రావు, అన్సార్ అహ్మద్, ఈశ్వర్, దిగంబర్, విశ్వేశ్వరరావు, లఖన్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## 21న లెనిన్ శతవర్ధంతి ముగింపు సభ

● సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్



గోడ ప్రతిని ఆవిష్కరిస్తున్న నాయకులు

నిర్మల్‌రూరల్, జన వరి 16 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో గురువారం మార్క్సిస్ట్ మహోపా ధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ శతవర్ధంతి ముగింపుసభ గోడ ప్రతిని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా జిల్లా కార్యదర్శి రాజన్న మాట్లాడుతూ... మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ అమరుడై వంద సంవత్సరాలు నిండుతున్న సందర్భంగా ఈ నెల 21న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కామ్రేడ్ లెనిన్ శతవర్ధంతి ముగింపు సభను సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఆర్.రామలక్ష్మణ్, ఎం. బక్క న్న, ఎస్. గంగన్న, మహేందర్, ఎల్లయ్య, సుద ర్శన్, తదితరులు పాల్గొన్నారు.

**ఖానాపూర్ :** ఈ నెల 21వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న లెనిన్ శతవర్ధంతి సభను విజయవంతం చేయాలని సీపీఐ ఎం ఎల్ మాస్‌లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఈనెల 21వ తేదీన హైద రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో లెనిన్ శత వర్ధంతి సభను నిర్వహిం చనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం గోడప్రతులను విడుదల చేశారు. కార్యక్ర మంలో సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ జిల్లా నాయకుడు రామలక్ష్మణ్, బక్కన్న, అంకుష్ రావు, నాయకులు జక్కుల రాజన్న, కుర్మరాజన్న, గోనె నారాయణ, గోరే మియా, గోనె లచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

## జైపాల్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

సారంగాపూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి జయంతిని నిర్వహించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు మార్కెట్ కమిటీ చైర్మన్లు అబ్దుల్ హాది, భీమ్‌రెడ్డిలు, నాయకులు మల్లారెడ్డి, పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డిలతో పాటు నాయకులు, కార్యకర్తలు ఆలయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఎనలేని కృషి చేశారన్నారు. అలాగే బండరేవు తండాలో వారం రోజుల నుంచి జరుగుతున్న నాన్‌మహారాజ్ జాతరను నాయకులు సందర్శించి ఆలయంలో మొక్కులను మొక్కి జాతర వివరాలను ఆలయ కమిటీ సభ్యులకు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జాతరలో ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బి.నర్సయ్య, మారుతి, రవీందర్‌రెడ్డి, మధు క ర్, నారాయణ రెడ్డిలతో పాటు నాయకులు, కార్యకర్తలున్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

సారంగాపూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలో గల బండరేవు తండా గ్రామ సమీపంలో గల నాన్ మహారాజ్ జాతర వద్ద నిర్వహిస్తున్న పేకాట స్థావరాలపై బుధవారం రాత్రి ఎస్పీ షర్మిల జానకీ ఏఎస్పీ రాజేష్ మీనాతో పాటు పోలీసులు దాడి చేసిపేకాట స్థావరాలను తొలగించారు. జాతరలో పేకాటను నిర్వహిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే జాతరలో మద్యం విక్రయాలు జరపవద్దని, మద్యం విక్రయాలు నిర్వహించే స్థావరాలను తొలగించారు.

## పెంబి క్రికెట్ టోర్నీ విజేతగా గుమ్మెన జట్టు



గుమ్మెన జట్టుకు బహుమతి అందిస్తున్న దృశ్యం

పెంబి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో ఇటిక్యాల్ తండా గుగ్లావత్ పరు శురాం నాయక్ స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ పోటీల్లో మొత్తం 35 జట్లు పాల్గొన్నాయి. గురువారం గుమ్మెన, ఇటిక్యాల్ తండా ఫైనల్‌గా నిలిచింది. గుమ్మెన మొదటి బహుమతి గెలుచుకోగా, ఇటిక్యాల్ తండా రెండోబహుమతి గెలుచుకుంది. మొదటి బహుమతి 20 వేలు షీల్డ్, రెండో బహుమతి 10 వేలు షీల్డ్‌ను ఎంపీడీవో రమాకాంత్, తహసీల్దార్ లక్ష్మణ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు స్వప్నిల్ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మ ణ్, ఎంపీడీవో రమాకాంత్, ఎంఈవో రాంచందర్, ఎస్సై హన్మాండ్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు స్వప్నిల్ రెడ్డి, ఎస్‌బీఐ మేనేజర్ ఆర్‌ఐ శత్రుఘన్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన మండలంలో కార్యాలయాలు సిద్ధం

బోథ్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : బోథ్ మండలంలోని సోనాల గ్రామం నూతన మండలంగా ఏర్పాటు కావడంతో అధికారులు కార్యాలయాలను ప్రారంభించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యాలయాలను ఏర్పాటు చేసేందుకు శాసన సభ్యులతో పాటు గ్రామస్తులు మాజీ ఎంపీపీ ఈ విషయంలో అధికారు లతో చర్చించారు. అధికారులు సైతం కార్యాలయాలు, వసతులను గమనించడం జరిగింది. కార్యాలయాలు పూర్తిస్థాయిలో సిద్ధమైతే సిబ్బందిని నియమించే ఆస్కారం ఉంది.

ఫటా..ఫట్...

## పశుషోషణలో.. మెళకువలు పాటించాలి

● భైంసా పశువైద్యాధికారి డా.విఠల్



భైంసా, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): 'వ్యవసాయ రంగానికి మూలమైన పశువులు పాడి పరిశ్రమ అభివృద్ధికి ఎంతో ప్రధానమైనవి. పాడి రైతులు పశుపోషణలో పాత పద్ధతులను వీడి నూతన విధానాలు, శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ మెళకువలు పాటించాలి. పాడి పశువుల కోసం సీహెచ్ 24 జొన్న రకపు గడ్డి ద్వారా ప్రయోజనాలు అధికంగా ఉన్నాయి. నీటి పొదుపుతో పాటు పాల ఉత్పత్తులు పెరుగుతాయి' అని భైంసా పశువైద్యాధికారి డా.విఠల్ పేర్కొన్నారు. 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడిన పలు అంశాలు మీ కోసం..

**ఆంధ్రజ్యోతి:** పశు సంపద అభివృద్ధి కోసం ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

**పశువైద్యాధికారి:** మేలు రకపు పశు సంతతి అభివృద్ధి కోసం కృత్రిమ గర్భధారణ ఎంతో ఉపయోగపడుతుంది. ఈ పద్ధతిలో రైతులు పశు సంతతిని వృద్ధి చేసుకోవచ్చు. సంబంధిత అంశాలపై పాడి రైతులకు చైతన్యపరుస్తున్నాం.

**ఆంధ్రజ్యోతి:** పాల దిగుబడి పెంపకంపై రైతులకు ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు.?.

**పశువైద్యాధికారి:** మండల, పట్టణ పరిధిలో సుమార 1300 వరకు ఆవులు, 2100 గేదెలు ఉన్నాయి. పాల దిగుబడి పెంపు కోసం మేలు రకపు సంతతి వృద్ధి చెందేలా చర్యలు చేపడుతున్నాం. పాడి రైతులకు పాల దిగుబడులు పెంపొందింపచేసుకునేందుకు అనుసరించాల్సిన విధానాలు, పాటించాల్సిన పద్ధతులపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం.

**ఆంధ్రజ్యోతి:** శీతకాలంలో మూగజీవాలకు సంక్రమించే వ్యాధులు, వాటి నివారణ చర్యలు ఏమిటి?

**పశువైద్యాధికారి:** ప్రస్తుత శీతకాలంలో మూగజీవాలకు చర్మ వ్యాధులు, గాలికుంటు వ్యాధులు వస్తుంటాయి. వ్యాధుల నివారణకు గాను నట్టల నివారణ మందులు తాగిస్తున్నాం. గాలికుంటు వ్యాధి నివారణకు పీప్పీర్ టీకాలను వేస్తున్నాం. పాకలను శుభ్రంగా ఉంచుకుంటే దోమల బెడద ఉండదు. పరిశుభ్రమైన వాతవరణంలోనున్న పశువులకు వ్యాధులు సంక్రమించే అవకాశాలు తక్కువగా ఉంటాయి.

**ఆంధ్రజ్యోతి:** సబ్సిడీపై పశుగ్రాసం విత్తనాలు ఇస్తున్నారా?

**పశువైద్యాధికారి:** పాడి రైతాంగానికి 75 శాతం సబ్సిడీపై సీహెచ్24 రకపు గడ్డివిత్తనాలు అందిస్తున్నాం. సంబంధిత గడ్డి విత్తనాల పశుగ్రాసం పాడి పశువులకు ఎంతో ప్రయోజనకరమైనవి. అంతేకాకుండా సంబంధిత గడ్డి విత్తనాలు తక్కువ నీటి వినియోగంతో స్వల్పకాల వ్యవధిలో పశుగ్రాసం సమృద్ధిజిఈగా వస్తుంది.

# శనగ రైతుకు తెగుళ్ల కష్టాలు!

● ప్రతికూల వాతావరణ పరిస్థితులతో ఇబ్బందులు ● శనగకు పచ్చ పురుగు, ఎండ తెగుళ్లతో పంటపై తీవ్ర ప్రభావం ● తగ్గనున్న దిగుబడులు

ఆంధ్రజ్యోతి పరిశీలన



ఎండు తెగుళ్లతో దెబ్బతిన్న శనగపైరు



పురుగుల మందును పిచికారీ చేస్తున్న రైతన్న

భైంసా, జనవరి16 (ఆంధ్రజ్యోతి): యాసంగిలో శనగ పంటతో పచ్చగా కళకళలాడాల్సిన పంటచేలన్నీ తెగుళ్ల బారిన పడుతోంది. ఏటా వర్షాకాలంలో వేసిన పంటలు కోత తర్వాత మంచుపై ఆధారపడి శనగ వేసుకోవడం ఆనవాయితీ. కేవలం తేమతోనే పండే పంట ఈసారి ప్రతికూల పరిస్థితులతో దెబ్బతింటోంది. వర్షాకాలంలో నెలకొన్న ప్రతికూల వాతవరణ పరిస్థితులతో జిల్లా పరిధిలో సాగుచేసిన పంటలు దెబ్బతినడం, పైర్లు తెగుళ్ల బారిన పడటం, దిగుబడులు తగ్గిపోవడం లాంటి ప్రతీకూల పరిస్థితులు ఎదరవుతున్నాయి. ఈ క్రమంలో అధికశాతం మంది రైతులు కష్ట, నష్టాల పాలయ్యారు. ప్రకృతి పరిహాసంతో యాసంగి కాలంలోనూ రైతులకు ఖరీఫ్ కష్టాలు వెంటాడుతున్నాయి. ఎన్నో వ్యయ, ప్రయాసాలకు ఓర్చుతూ సాగుచేస్తున్న పంటల పైర్లు దెబ్బతింటున్నాయి. భూగర్భ జలాలు అడుగంటిపోతుండటంతో ఆరుతడి పంటలకు సైతం తడులు అందని దుస్థితి. నెలకొంది. పంటచేలల్లో తేమ ప్రభావం అంతంత మాత్రంగానే ఉంది. ఈ క్రమంలో రైతులు యాసంగిలో ఎన్నో ఆశలు పెట్టుకొని సాగు చేస్తున్న శనగ పంట దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపోతోంది. యేటా యాసంగిలో అన్నదాతలకు అండగా నిలిచే శనగ పంట ఈ సీజన్‌లో ప్రతికూల పరిస్థితుల మూలంగా నిరాశనజనకంగా ఉంది. తేమ తక్కువగా ఉండటంతో పాటు తెగుళ్ల బెడద అధికంగా ఉండటంతో ఆశించిన స్థాయిలో పైర్ల పెరుగుదల జరుగడం లేదు. పలు ప్రాంతాల్లో పైరు పెరుగుదల ఆశాజనకంగా ఉన్నప్పటికి తడులు లేక తెగుళ్ల బారిన పడి దిగుబడులు తగ్గిపోయే పరిస్థితులు నెలకొన్నాయి.

● తగ్గిన శనగ సాగు విస్తీర్ణం

వ్యవసాయాధికారులు తెలిపిన వివరాల ప్రకారం గత యాసంగి సీజన్‌తో పోల్చి చూస్తే ఈ సీజన్‌లో సాగు విస్తీర్ణం తగ్గింది. ప్రత్యామ్నాయంగా అన్నదాతలు మొక్కజొన్న సాగువైపు దృష్టిసారించారు. ఈ సీజన్‌లో జిల్లాలో సుమారు 9 వేల హెక్టార్ల వరకు శనగ పంటను సాగుచేస్తున్నారు. ప్రధానంగా జిల్లాలోని భైంసా, ముథోల్ వ్యవసాయ సబ్ డివిజన్‌ల పరిధిలో శనగ సాగు విస్తీర్ణం అధికంగా ఉంది. భైంసా మండలంలో శనగ సాగు సుమారు 1500 హెక్టార్లు, ముథోల్ మండలంలో సుమారు 1650 హెక్టార్లలో, కుభీర్ మండలంలో సుమారు 250హెక్టార్లలో, తానూర్ మండలంలో సుమారు 1610 హెక్టార్లలో, కుంటాల మండలంలో సుమారు 600 హెక్టార్లలో, లోకేశ్వరం మండలంలో సుమారు 600 హెక్టార్లలో కలిపి మొత్తం సుమారు 6500 వరకు హెక్టార్లలో శనగ పంటను అన్నదాతలు సాగు చేశారు. ఎకరా శనగ సాగుచేయడానికి భూమిని సిద్ధం చేసేందుకు రూ.3 వేలు, విత్తనాలకు రూ.2వేల వరకు, ఇతరాలకు రూ.వేయ్యి రైతుల ఖర్చు కలిపి హెక్టారుకు రూ.6వేల వరకు ఖర్చు పెట్టారు. ఈ లెక్కన జిల్లా పరిధిలోని రైతులు శనగ సాగు కోసం రూ. 5.5 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టినట్లు తెలుస్తోంది. కోత సమయంలో కూలీలకు అదనంగానే చెల్లించాల్సిన పరిస్థితులు నెలకొని ఉన్నాయి.

● శనగకు పచ్చ పురుగు, ఎండ తెగుళ్లు

శనగ పంట సాధారణంగా మంచు గాలులు, నేలలోని తేమ, తడి ఆధారంగా సాగవుతుంది. వర్షాలు కురిస్తే మొక్క పలుపుపోయి పురుగులు ఉండిదాడి చేసే అవకాశాలుంటాయి. అయితే ఈ సీజన్లో మంచుగాలులు అంతంత మాత్రంగానే వచ్చాయి. ప్రతికూల పరిస్థితుల మూలంగా నెలలో తడి, తేమ శాతం తగ్గిపోయాయి. నేలల్లో అంతంత మాత్రంగానే ఉన్న తడితో మొలకెత్తిన శనగ పైర్లు పలుపు స్వభావం సరిగా రాకపోవటంతో చాలాచోట్ల పచ్చపురుగు, ఎండ తెగుళ్లతో పాడైపోతున్నాయి. కాయలన్నీ బుర్రలవుతున్నాయి. ప్రతికూల పరిస్థితుల ప్రభావం వల్ల పంట దిగుబడులు తగ్గుతున్నాయన్న బెంగతో రైతులు తల్లడిల్లిపోతున్నారు.

## కలిసిరాని పంటలు

● తగ్గిన శనగ పంట ● రబీపైనే రైతుల ఆశలు

తలమడుగులో సాగవుతున్న జొన్న పంట



తలమడుగు, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): గతేడాది యాసంగి పంటల సాగుతో రైతులకు ఎలాంటి లాభాలు రాలేదు. పంటల కోసం చేసిన అప్పులు తీర్చేందుకు ఎడ్ల బండ్లను అమ్ముకున్న పరిస్థితి. దీంతో రబీపైనే రైతులు ఆశలు పెట్టుకున్నారు. సాగునీరు కలిగిన రైతులు కొండంత ఆశతో రబీ పంటలను సాగు చేస్తున్నారు. ఈ ఏడాది రబీ పంటలో జొన్న పంట ఎక్కువమంది రైతులు సాగుచేస్తున్నారని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం రబీలో శనగ పంట గత సంవత్సరం కంటే కొద్దిగా తగ్గిందన్నారు. మరి కొంతమంది రైతులు కూరగాయలు, వేరుశనగ పంటలను సాగు చేస్తున్నారని రైతుల తెలిపారు, రబీ పంటలకు సైతం పందుల బెడద తప్పడం లేదన్నారు. పంటలను కాపాడుకునేందుకు రాత్రి, పగలు కాపల కాయ వలసిన పరిస్థిలు ఏర్పడుతున్నాయన్నారు. అడవి పందుల భారీ నుండి పంటలను కాపాడాలని పలు మార్లు రైతులు సంబంధిత శాఖ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదన్నారు. కొంతమంది రైతుల వ్యవసాయ భూముల్లో ఎకరాల కొద్ది ఎకరాలు పంటలను పందులు నాశనం చేస్తూనే ఉన్నాయి. గతంలో అడవి పందుల వల్ల పంటలో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి అడవి పందుల నుంచి పందులను కాపాడి పంటలు నష్టపోయిన రైతులందరికీ నష్ట పరిహారం ఇవ్వాలని రైతుల కోరుతున్నారు. అంతేకాకుండా రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుతున్నారు.

### పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

● మండల వ్యవసాయ అధికారి ప్రమోద్‌రెడ్డి

రైతులు రబీలో సాగు చేస్తున్న పంటల వివరాలను ఆన్‌లైన్‌లో తప్పని సరిగా నమోదు చేసుకోవాలలి. లేదంటే పంటలు విక్రయించుకున్న సమయంలో రైతులకు ఇబ్బందులు ఎదురవుతాయి. గ్రామాల్లో గల ఏఈవోల వద్ద నమోదు చేసుకొని పంటల సాగులో సలహాలు, సూచనలు తీసుకోవాలని కోరారు.

## గెస్ట్ లెక్చరర్స్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఉట్నూర్, జనవరి16 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ టి.ప్రతాప్‌సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. హిస్టరీ (01), ఎకనామిక్స్(01), కామర్స్(01) సబ్జెక్టుల్లో ఖాళీలు ఉన్నాయని, అభ్యర్థులు సంబంధిత పీజీలో 55శాతం, ఎస్సీఎస్టీ అభ్యర్థులకు 50శాతం మార్కులున్న వారు అర్హులని పేర్కొన్నారు. నెట్, సెట్, పీహెచ్‌డీ కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని, బోధన అనుభవం ఉన్న అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రం సమర్పిస్తే వెయిటేజీ ఉంటుందని, ఈనెల 20లోగా కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.



సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ అభిజ్ఞాన్ (ఫైల్)

## సమస్యకు పరిష్కారం ఎప్పుడో!?

తాంసి, జనవరి16 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణ ఎదుట ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయాలని, లేదంటే ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చాలని పలుమార్లు గ్రామస్థులు విద్యుత్ శాఖ అధికారులకు విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదు. గతంలో ఈ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పలు ప్రమాదాలు కూడా సంభవించాయి. రెండు, మూడు మూగజీవాలు మృత్యువాత పడ్డ ఘటనలు ఉన్నాయి. అయినప్పటికీ ట్రాన్స్‌ఫార్మర్ విషయంలో ఎవరూ స్పందించడం లేదు. ఇటీవల తాంసి గ్రామానికి వచ్చిన అసిస్టెంట్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాలవియాకు గ్రామస్థులు సమస్యను విన్నవించారు. త్వరలోనే పరిష్కరించేలా చర్యలు చేపడతానని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు నెరవేరలేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు. వెంటనే ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిన ఏర్పాటు చేయాలని గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## పక్కదారి పడుతున్న సబ్సిడీ సిలిండర్లు



బోథ్‌లోని ఓ హోటల్లో వినియోగిస్తున్న సబ్సిడీ సిలిండర్

బోథ్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని పలు వ్యాపార సంస్థలు సబ్సిడీ గృహఅవసరాలకు వినియోగించే సిలిండర్లను వినియోగిస్తున్నారు. దీంతో గృహవినియోగదారులకు ఇచ్చే సబ్సిడీ పక్కదారి పడుతుందన్న విమర్శలు వస్తున్నాయి. సబ్సిడీ సిలిండర్లు వినియోగిస్తున్నట్లు అధికారుల దృష్టికి వస్తున్న చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. పెద్ద హోటళ్లలో సహితం సబ్సిడీ సిలిండర్ వినియోగిస్తున్నారు. వ్యాపార సంస్థల్లో విని యోగించేందుకు ప్రభుత్వం సబ్సిడీలేని సిలిండర్లను సరఫరా చేస్తోంది. అయితే వ్యాపారులు సిలిండర్ ధర ఎక్కువగా ఉండడంతో సబ్సిడీ సిలిండర్లను విని యోగిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. బహిరంగంగానే సబ్సిడీ సిలిండర్లను వ్యాపారస్తులు వినియోగిస్తున్న అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నా రన్న విమర్శలు వస్తున్నాయి. బోథ్ మండలంలోనే కాకుండా సోనాల మండల కేంద్రంలో సైతం సబ్సిడీ సిలిండర్లను వ్యాపారవర్గాల వారు వినియోగిస్తున్నారు. దీంతో ప్రభుత్వానికి ప్రతిరోజు రూ.వేల సబ్సిడీ స్వాహా అవుతోంది.

● వ్యాపారులు సబ్సిడీ సిలిండర్ వాడితే చర్యలు: వాజిద్ అలీ, డీఎస్‌వో

సబ్సిడీ సిలిండర్లను గృహ అవసరాలకు వినియోగించాలని వ్యాపార వర్గాల వారు వినియోగిస్తే కేసులు తప్పవు. చట్టప్రకారం వారిపై జరిమానాతో పాటు జైలు శిక్షని అనుభవించాల్సి ఉంటుంది.

## వయోవృద్ధుల సంక్షేమానికి బీఆర్ఎస్ కృషిచేసింది




మాజీ మంత్రిని సన్మానిస్తున్న వయోవృద్ధు సమాఖ్య నాయకులు

● మాజీ మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్‌రూరల్, జనవరి16 (ఆంధ్రజ్యోతి): వయోవృద్ధుల సంక్షేమం కోసం గత బీఆర్ఎస్ అనేక కార్యక్రమాలు చేపట్టిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు గురువారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వయోవృద్ధు సమాఖ్య నాయకులు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీనియర్ సిటిజన్ నూతన సంవత్సర కాన్ఫడరేషన్ ప్యాకెట్ క్యాలెండర్‌ను రామన్న చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ వయోవృద్ధుల కోసం గత బీఆర్ఎస్ అనేక కార్యక్రమాలు చేపట్టి సంక్షేమానికి కృషి చేసిందన్నారు. దాన్ని ఇప్పటికీ గుర్తిస్తున్నారన్నారు. ఉద్యోగంలో ఉండి అనేక సేవలు అందించి రిటైర్డ్ అయిన తర్వాత కూడా వయోవృద్ధుల కోసం పనిచేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ దేవిదాస్ దేశ్పాండే, కార్యదర్శి రాంకులకర్ణి, సత్యనా రాయణ, రేషన్, ప్రకాష్, మోహన్, నర్సింలు, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## సేవే లక్ష్యంగా పనిచేస్తున్నాం

● జమాతే ఇమి హింద్ రాష్ట్ర అధ్యక్షులు ఖాలిద్

ఆదిలాబాద్ రూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : కుల మతలకు అతీతంగా సేవే లక్ష్యంగా తమ సంస్థ పని చేస్తున్నట్లు జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఖాలిద్ ముబాషిర్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా తొలి రోజు గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల న్నారు. జిల్లాలో విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించాలన్నారు. తమ సంస్థ అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎంకేఎం జాఫర్, జమాత్ ఇ ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎండి నదీం, అర్షద్ మహమూద్ అలీ, అమీర్ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఖాలిద్ ముబాషిర్



నిపానిలో స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

## వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం

భీంపూర్, జనవరి16 (ఆంధ్రజ్యోతి): మండలంలోనిని పాని గ్రామ శ్రీవేంకటేశ్వర ఆలయ 18వ వార్షికోత్సవ సందర్భంగా గురువారం అలివేలు మంగ సహిత పద్మావతి శ్రీనివాస కల్యాణం వైభవంగా నిర్వహించారు. రామకృష్ణ మహారాజ్ శివగిరి ఆధ్వర్యంలో వేద పండితుల నడుమ సంప్రదాయబద్ధంగా స్వామి వారి కల్యాణం నిర్వహించారు. గ్రామస్తులు మహా అన్నదానం చేశారు. జాతరకు పరిసర గ్రామాల నుంచి జనం తరలివచ్చారు. ఆలయకమిటీ వారు భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. భీంపూర్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఇది ఇలా ఉంటే సాయంత్రం ఉత్సవ మూర్తుల శోభాయాత్రను కనుల పండువగా నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పతంగే బ్రాహ్మానందం, బీజేపీ యువ జిల్లా నాయకుడు పాయల్ శరత్, గ్రామస్థులున్నారు.



నిపానిలో కల్యాణంలో పాల్గొన్న భక్తులు

# భైంసాకు చేరుకున్న యాత్రికుల బృందం

● ఫలితమిచ్చిన కేంద్రమంత్రి బండి సంజయ్, ముథోల్ ఎమ్మెల్యే పాటిల్ చొరవ ● రెండు బస్సుల ద్వారా యాత్రికులను భైంసాకు తరలించిన యూపీ ప్రభుత్వ అధికారులు

● యాత్రికులను చూసి ఉద్విగ్నభరితులైన కుటుంబీకులు ● యాత్రికులకు ఎదురేగి స్వాగతం పలికిన ఎమ్మెల్యే రామరావ్ పాటిల్

భైంసా, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): తీర్థయాత్రలకు వెళ్లిన టూరిస్టు బస్సు అగ్నిప్రమాదం బారిన పడటంతో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వృందావన్‌లో చిక్కుకున్న డివిజన్ ప్రాంతానికి చెందిన యాత్రికుల బృందం గురవారం సాయంత్రం భైంసాకు చేరుకున్నారు. మంగళవారం బస్సుకు అగ్ని ప్రమాదం చోటు చేసుకోగా యాత్రికులందరి వస్తువులు, నగదుతో పాటు ఇతర సామగ్రి అంతా కాలిపోయాయి. కుభీర్ మండలంలోని పల్సి గ్రామానికి చెందిన వృద్ధుడొకరు సజీవ దహనం అయ్యారు. ఘటనలో యాత్రికులు కట్టుబట్టలతో మిగిలిపోయారు. సంబంధిత విషయాన్ని గుర్తించిన వృందావన్ పోలీసు, రెవెన్యూ, అర్ఎస్ఎస్, వ్యాపారస్తులు బాధిత యాత్రికులకు వసతి కల్పించి అన్ని విధాలుగా అదుకున్నారు. సంబంధిత సమాచారం అందుకున్న ముథోల్ ఎమ్మెల్యే రామరావ్ పాటిల్ ప్రమాద విషయం, యాత్రికులు చిక్కుకున్న విషయాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లారు. వీరిద్దరు అక్కడి పోలీసు, రెవెన్యూ అధికారులతో మాట్లాడి యాత్రికులను సురక్షితంగా భైంసాకు తరలించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్‌ల విజ్ఞప్తులకు స్పందించిన అక్కడి అధికారులు బుధవారం రెండు మినీ బస్సులను ఏర్పాటుచేసి వృందావన్ నుంచి యాత్రికులను భైంసాకు తరలించారు గురువారం సాయంత్రం వేళలో ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీకి చేరుకున్న యాత్రికులకు ముథోల్ ఎమ్మెల్యే, బీజేపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఎనుపోతుల మల్లేశ్వర్, మున్సిపల్ కౌన్సిలర్ కపిల్ సిందే, మున్సిపల్ మాజీ చైర్మెన్ గంగాధర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ రాజేష్‌బాబు, సోలంకే భీంరావ్, రాము, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, నిజాం వేణుగోపాల్‌లు ఎదురేగి స్వాగతం పలికారు. మినీ బస్సులను నుంచి దిగిన యాత్రికులు, వారి కుటుంబ సభ్యులు ఒకరనొకరు అలింగనం చేసుకుంటూ ఉద్విగ్నభరితులయ్యారు. కంటతడి పెట్టుకుంటూ రోదించారు.




మృతుడి భార్యను ఓదార్చుతున్న ముథోల్ ఎమ్మెల్యే



రోదిస్తున్న యాత్రికులు, కుటుంబీకులు

● మృతుని కుటుంబాన్ని ఆదుకుంటాం

తీర్థయాత్రలో భాగంగా టూరిస్టుబస్సుకు చోటుచేసుకున్న అగ్నిప్రమాద ఘటనలో మృతిచెందిన కుభీర్ మండలంలోని పల్సి గ్రామానికి చెందిన శీలం దురుపతి కుటుంబాన్ని ఆదుకుంటామని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామమరావ్ పాటిల్ వెల్లడించారు. తీర్థయాత్రకు బయల్దేరిన దంపతుల్లో భర్త మృతిచెందగా భార్య సురక్షితంగా తిరిగివచ్చింది. గురువారం సాయంత్రం యాత్రికులతోపాటుగా ఇక్కడకు చేరుకున్న మృతుడి భార్యను ఎమ్మెల్యే ఓదార్చారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమాద ఘటన, మృతుని వివరాలను ప్రభుత్వం దృష్టికితీసుకెళ్లి అన్నివిధాలుగా అండదండగా నిలుస్తామని వివరించారు. యాత్రికులందరికీ భోజనవసతి కల్పించిన ఎమ్మెల్యే రామరావ్ పాటిల్ అనంతరం వారందరిని స్వస్థలాలకు పంపించే ఏర్పాట్లు చేపట్టారు. యాత్రికులను తీసుకవచ్చిన ఉత్తరప్రదేశ్ రాష్మానికి చెందిన మినీ బస్సు డ్రైవర్లను ఎమ్మెల్యే రామరావ్ పాటిల్ సన్మానించి నగదును బహూమతిగా అందించారు.



## కొనసాగుతున్న రైతు భరోసా వెరిఫికేషన్

నర్సాపూర్(జీ), జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నందన్, అంజనీ తండా, గొల్లమాడ గ్రామాల్లో గురువారం రైతు భరోసా వెరిఫికేషన్ అధికారులు నిర్వహించారు. రియల్‌ఎస్టేట్, లే అవుట్స్, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలకు గోదాములకు, మైనింగ్‌కు వినియోగిస్తున్న భూములు, ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల భూములు వెరిఫికేషన్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వెంకటేష్, సర్వేయర్ మోహన్ కృష్ణ, మండల వ్యవసాయ అధికారి రాంచందర్ నాయక్, గిర్దావర్ వేణుగోపాల్, వ్యవసాయ విస్తరణ అధికారి భాగ్యలక్ష్మి, రమ్య, (రెవెన్యూ) జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఇక నకిలీ వైద్యుల.. ఆట కట్టు!





- జిల్లాలో నకిలీ డాక్టర్లు, దవాఖానాల ఏర్పాటుకు అడ్డుకట్ట
- 'శంకర్‌దాదా ఎంబీబీఎస్'ల కట్టడికి స్పెషల్ టాస్క్‌ఫోర్స్
- టీఎంసీ నేతృత్వంలో హైలెవెల్ కమిటీ
- త్వరలోనే విస్తృత తనిఖీలకు రంగం సిద్ధం
- ఆసుపత్రుల అనుమతులు, సౌకర్యాలపైనా ఆరా

నిర్మల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వ్యాప్తంగా శంకర్‌దాదా ఎంబీబీఎస్ తరహాలో కొనసాగుతున్న నకిలీ డాక్టర్ల వ్యవహారం అలాగే ఎలాంటి అనుమతులు లేని నకిలీ ఆసుపత్రుల వ్యవహారాలపై వైద్య, ఆరోగ్య శాఖ కొరడా ఝుళిపించబోతుంది. విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టేందుకు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో స్పెషల్ టాస్క్‌ఫోర్స్ టీమ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ప్రతీ ఉమ్మడి జిల్లాకు ఒక టాస్క్‌ఫోర్స్ టీమ్‌ను ఏర్పాటు చేసి ఈ టీమ్ ద్వారా విస్తృత తనిఖీలకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ టీమ్‌లలో స్పెషలిస్ట్ వైద్యులతో పాటు అడ్వకేట్‌లు, పోలీస్ అధికారులు, జర్నలిస్టులను కూడా సభ్యులుగా నియమిస్తున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో స్పెషల్ టాస్క్‌ఫోర్స్ టీమ్‌లు ఏర్పాటయ్యాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కూడా ఇటీవలే టాస్క్‌ఫోర్స్ టీంలు ఏర్పాటు చేసేందుకు కసరత్తు మొదలైంది. కొద్ది రోజుల క్రితం నిర్మల్‌లో మెడికల్ కౌన్సిల్‌కు సంబంధించిన అధికారులు దాడులు జరిపి పలు అనుమతులు లేని ఆసుపత్రుల గుట్టు రట్టు చేశారు. అలాగే నకిలీ డాక్టర్లను కూడా అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేశారు. అయినప్పటికీ ఇంకా నిర్మల్ జిల్లా కేంద్రంతో పాటు భైంసా, ఖానాపూర్, ముథోల్ తదితర చోట్ల విచ్చలవిడిగా నకిలీ డాక్టర్లు వైద్యం అందిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఎలాంటి విద్యార్హతలు లేకున్నా కొంత మంది డాక్టర్లుగా చలామణి అవుతూ నర్సింగ్‌హోమ్‌లను తలపించే స్థాయిలో ప్రైవేట్ క్లినిక్‌లను నిర్వహిస్తున్నారన్న ఫిర్యాదులున్నాయి. ఇలాంటి దవాఖానాల్లో అమాయకులు వైద్యం కోసం వేల రూపాయలను దారపోస్తున్నారు. మిడిమిడి జ్ఞానంతో నకిలీ డాక్టర్లు అందించే వైద్యం అమాయక ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతోంది. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోగానే సంబంధిత అధికారులు నామమాత్రంగా చర్యలు తీసుకొని చేతులు దులుపుకుంటున్నారన్న విమర్శలున్నాయి. అలాగే విజిలెన్స్ టీమ్‌లు కూడా ఆశించిన రీతిలో తనిఖీలను గాని చర్యలను గాని తీసుకోకపోతుండడం అనుమానాలకు తావిస్తోంది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో స్పెషల్ టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ఇక పకడ్బందీగా తనిఖీలకు రంగం సిద్ధం చేస్తోంది. అయితే మొదట ఉమ్మడి జిల్లాల వారీగా టాస్క్‌ఫోర్స్ టీమ్‌ను ఏర్పాటు చేయాలని తలపెట్టినప్పటికీ జిల్లా విస్తీర్ణాన్ని పరిగణలోకి తీసుకొని కొత్త జిల్లాలో కూడా ఈ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ టీమ్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీంతో నిర్మల్ జిల్లాలో వారం లోగా టాస్క్‌ఫోర్స్ టీమ్ ఏర్పాటయ్యే అవకాశాలు ఉన్నాయంటున్నారు.

### జిల్లాలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుకు కసరత్తు

జిల్లాలో నకిలీ డాక్టర్ల ఆగడాలు, బోగస్ ఆసుపత్రులపై తనిఖీలు చేపట్టేందుకు స్పెషల్ టాస్క్ ఫోర్స్‌టీమ్‌ను ఏర్పాటు చేయబోతున్నారు. ఈ టీమ్‌లో స్పెషలిస్ట్ డాక్టర్లతో పాటు ఐఎంఏ ప్రతినిధులు, తెలంగాణ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ ప్రతినిధులు, డాక్టర్ల అసోసియేషన్ల సభ్యులు, అడ్వకేట్‌లు, పోలీస్ అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, జర్నలిస్టులను సభ్యులుగా నియమించనున్నారు. సభ్యుల ఎంపిక కోసం వారి వారి అసోసియేషన్లకు సమాచారం అందించి వారి ద్వారానే ఎంపిక ప్రక్రియను కొనసాగించనున్నారు. ఇటీవలే ఉమ్మడి జిల్లా పరిధిలో 30 మంది డాక్టర్లతో కూడా ఓ టాస్క్‌ఫోర్స్ టీమ్‌ను ఏర్పాటు చేశారు. ఇక నుంచి కొత్త జిల్లాల వారీగా కూడా ఈ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ టీమ్‌లు కూడా త్వరలోనే ఏర్పాటు కాబోతున్నాయి.



### నకిలీ వైద్యుల ఆగడాలకు ఇక చెక్

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా రోజు రోజుకూ నకిలీ డాక్టర్ల వైద్యం దందా విస్తరిస్తోంది. కనీస సౌకర్యాలు లేకుండానే చిన్నచిన్న గదులలో ఈ నకిలీ డాక్టర్లు నర్సింగ్‌హోమ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆరోపణలు న్నాయి. ఈ నర్సింగ్ హోమ్‌లలోనే లాబరేటరీలు, మెడికల్ షాపులు, ఎక్స్‌రే యూనిట్‌లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. రోగులకు అవసరం లేకున్నా అన్ని రకాల పరీక్షలు చేయిస్తూ వారి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయి. ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండానే రక్త పరీక్షల రిపోర్టులను అలాగే ఎక్స్‌రే రిపోర్టులను, ఈసీజీ రిపోర్టులను అందిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. జిల్లాలోని చాలా గ్రామాల్లో ఇలాంటి నర్సింగ్ హోమ్‌లు విచ్చలవిడిగా వెలుస్తున్నట్లు చెబుతున్నారు. అయినప్పటికీ వీరిపై సరైన నిఘా గాని, పర్యవేక్షణ లేకపోవడం అక్రమ వైద్యులకు వరంగా మారుతుంది. ఈ ఆసుపత్రులలో వైద్యం వికటించి రోగుల ప్రాణాలు పోతున్నా పట్టించుకునే వారే కరువయ్యారంటున్నారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో స్పెషల్ టాస్క్‌ఫోర్స్ టీమ్‌లు ఏర్పాటు అవుతుండడంతో పరిస్థితి కొంత వరకైనా మారే అవకాశం ఉంటుందంటున్నారు.

## రేషన్ దరఖాస్తుల పరిశీలనను
## అడ్డుకున్న దౌనెల్లి గ్రామస్థులు

● అర్హులందరికీ కార్డులివ్వాలని తహసీల్దార్‌కు వినతి



తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్‌ఖాన్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు

కుంటాల, జనవరి, 16 : (ఆంధ్రజ్యోతి) : మరో నాలుగు నూతన పథకాలను ప్రవేశపెట్టే ఉద్దేశంతో రేషన్, తదితర పథకాలకు అర్హులైన లబ్ధిదారుల పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించగా గురువారం కుంటాల మండలంలోని దౌనెల్లి గ్రామస్థులు అడ్డుకున్నారు. తమ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులు ఎక్కువమంది ఉన్నప్పటికీ తక్కువ మందికి మాత్రమే నూతనరేషన్ కార్డులు మంజూరయ్యాయని, అంతేగాకుండా దౌనెల్లి పంచాయతీ పరిధిలో గమపూర్ తండా, దౌనెల్లి తండా అనుబంధ గ్రామాలున్నాయి. ఆ గ్రామాల ప్రజలకు కూడా అర్హులైన వారందరికీ నూతనరేషన్ కార్డుల లిస్టులో పేర్లులేకపోవడం వలన గురువారం దరఖాస్తుల పరిశీలనకు వచ్చిన అధికారులను వెనక్కి పంపి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్‌ఖాన్‌కు అందజేశారు. తమ గ్రామంలో గత పది సంవత్సరాలుగా రేషన్‌కార్డు కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం తీపి కబురు చెప్పిందని అనుకుంటే నామమాత్రంగా కొందరికి మాత్రమే కార్డులు మంజూరవడం పట్ల అర్హులైన వారందరూ నిరాశకు గురవుతున్నారని ఇకనైనా అధికారులు స్పందించి అర్హులైన వారందరికీ నూతనరేషన్ కార్డులు మంజూరు చేయాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు దిలీప్ కుమార్, చింతల నరేందర్, షేక్ హైమద్, సాయన్న, సల్మాన్, సమీ, నారాయణ, శ్రావణ్ కుమార్ తదితరులున్నారు.

## రజక సంఘం ఏకగ్రీవ ఎన్నిక

లోకేశ్వరం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో రజక సంఘం సభ్యులు గురువారం కొత్తూరు భోజన్న, తుంగన కృష్ణను అధ్యక్షుడు, క్యాషియర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షుడు మాట్లాడుతూ... రజక సంఘం బలోపేతానికి అహర్నిశలు కృషిచేస్తానన్నారు. సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సంఘం బలోపేతానికి కృషి చేస్తామన్నారు. సంఘం సభ్యులతో కలిసి పనిచేస్తూ సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. సంఘంలో ఎవరైనా ఆపదలో ఉంటే అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు, క్యాషియర్ నితిన్, భూమన్న, లస్మన్న, లింగన్న, సిబ్బుల హరీష్, గజ్జరాం, గంగాధర్, ఎం.సాయిలు, ఎం.అశోక్, మోహన్, శ్రీనివాస్, నవీన్, గంగన్న, రాము, ఈదన్న, సాయిలు, బిపిన్, కొత్తూరు లింగన్న, రాజు, ముత్తన్న, పెద్ద భూమన్న, నారాయణ, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో జగదాంబ దేవి ఆలయాల నిర్మాణాలు చేపట్టండి

● ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి తండావాసుల విజ్ఞప్తి



జగదాంబదేవి ఆలయ నమునాను ప్రదర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, గిరిజన ప్రతినిధులు

భైంసా, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): తమ గ్రామాలు, తండాల్లో జగదాంబదేవి ఆలయాల నిర్మాణాలు చేపట్టేందుకు సహకరించాలని ముథోల్ మాజీఎమ్మెల్యే విఠల్ రెడ్డికి కుభీర్ మండల పరిధిలోని పలు గిరిజన గ్రామాలు, తండాలవాసులు విజ్ఞప్తి చేశారు. గురువారం కుభీర్ మండల కాంగ్రెస్ ప్రతినిధులు తూము రాజేశ్వర్, శంకర్ చౌహన్ నేతృత్వంలో రంజని,రంజని తాండా, సిర్పెల్లి తాండా,రంగశివుని తాండాలతో పాటు పలు గిరిజన ప్రాంతాలవాసులు భైంసా మండలంలోని దేగాం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని కలిసి సంబంధిత విషయంలో విజ్ఞప్తి చేశారు. జగదాంబదేవి ఆలయాల నిర్మాణంతో పాటు తమ తమ ప్రాంతాల్లో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి, అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రంజనిలో నిర్మించనున్న జదదాంబదేవి ఆలయ నమునాను అక్కడి ప్రాంతవాసులు ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అందచేశారు. ఆలయ నిర్మాణానికి దేవదాయశాఖ నుంచి నిధులు మంజూరి చేయించాలని, ఇందుకు అవసరమైన బాగస్వామ్యపు నిధులు తమ సమకూర్చుకుంటామని వారు స్పష్టం చేశారు. ఇందుకు స్పందించిన మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి మాట్లాడుతూ దేవదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ, జిల్లా ఇంచార్జీ మంత్రివర్యులు సీతక్కల దృష్టికి జగదాంబదేవి ఆలయ నిర్మాణానికి నిధుల మంజూరి విషయాన్ని తీసుకవెలుతానని మాజీఎమ్మెల్యే తెలిపారు. ఇదే క్రమంలో సమస్యల పరిష్కరం, అభివృద్ధి పనుల మంజూరి విషయాలను ఇద్దరి మంత్రుల దృష్టికి తీసుకవెళ్లి ప్రగతికి బాటలు వేస్తానని వెల్లడించారు.

## నాన్‌మహారాజ్ ఆలయం సందర్శన



బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డిని శాలువాతో సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

సారంగాపూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బండరేవు తండా సమీపంలో గల నాన్‌మహారాజ్ ఆలయాన్ని గురువారం బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాజీఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డితో పాటు బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, కరిపే విలాస్‌లు దర్శించుకొని ఆలయంలో పూజలు చేశారు. జాతరలో నిర్వహిస్తున్న ఆటల పోటీలలో పాల్గొన్న క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులను ఆయన అభినందించారు. అనంతరం ఆలయ కమిటీసభ్యులు బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు.

## సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌వోసీ అందజేత

నిర్మల్‌అర్బన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : లక్ష్మణచాంద మండలంలోని చామన్‌పల్లి గ్రామానికి చెందిన అంబల్ల గంగాధర్‌కి నిమ్స్‌లో మెరుగైన చికిత్సనిమిత్తం రూ.2 లక్షల సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌వోసీని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణచాంద తాజా మాజీ సర్పంచ్ ముత్యం రెడ్డి పాల్గొన్నారు.

# పథకాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలి

● జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ అర్బన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుంచి అమలు చేయనున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్ల, ఆహారభద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి గ్రామ వార్డు సభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్‌కుమార్‌లతో కలిసి ఆమె వివిధ శాఖల అధికారులతో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని అర్హులైన ప్రతికుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా సమగ్ర లబ్ధిదారుల జాబితాను తయారుచేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి అమలు చేయనున్న పథకాలకు సంబంధించి అర్హులైన లబ్ధిదారుల ఎంపికను ఈ నెల 19వ తేదీలోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి అర్హులను గుర్తించాలని తెలిపారు. నూతనరేషన్ కార్డుల జారీకి కుటుంబఆదాయం, భూములు వంటి విషయాలను ప్రమాణికంగా తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు వివిధ పథకాలకు సంబంధించి అధికారులు గుర్తించిన లబ్ధిదారుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజాపాలనలో వివిధ పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణ ప్రాంతాల్లో వార్డు ఆఫీసర్లు దరఖాస్తుదారుల వివరాలు పరిశీలించి అర్హులను గుర్తించాలన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించి పంటను సాగు చేస్తున్న భూములను పారదర్శకంగా గుర్తించాలని తెలిపారు. సాగుకు యోగ్యం కానీ భూములు, గుట్టలు, వెంచర్లు, సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు, రైల్వేలైన్, రహదారుల కోసం తీసుకున్న తదితర భూముల వివరాలు జాబితాలో ఉండరాదని, సాగుకుయోగ్యంగా ఉండే భూముల వివరాలతో జాబితా తయారు చేసి, క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఆయా సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధిచేకూరేలా పూర్తి పారదర్శకత, నిబద్ధతతో క్షేత్ర స్థాయి పరిశీలన ప్రక్రియను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటి వరకు సర్వే పూర్తికాని అర్హులందరూ ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో తమ వివరాలు తెలియజేయాలని, ఏవైనా సందేహాలుంటే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్‌నెంబర్ (63056 46600)ను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో నిర్మల్, భైంసా ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్‌రెడ్డిలు, జడ్పీసీఈవో గోవింద్, సీపీవో జీవరత్నం, డీపీవో శ్రీని వాస్, డీఆర్డీవో విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, డీఎస్‌వో కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, హాజరైన అధికారులు

## సాగుభూముల సర్వేను పక్కాగా చేపట్టాలి

● డీఏవో అంజీప్రసాద్

భైంసా, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రైతు భరోసా పథకం కోసం గాను నిర్వహిస్తున్న సాగుభూముల సర్వేను లోపాలకు తావులేకుండా పకడ్బందీగా చేపట్టాలని జిల్లా వ్యవసాయాధికారి అంజీ ప్రసాద్ సూచించారు. గురువారం రెవెన్యూ డివిజన్ కేంద్రమైన భైంసా పట్టణ పరిధిలో తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, వ్యవసాయాధికారి గణేష్‌తో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా డీఏవో అంజీప్రసాద్ మాట్లాడుతూ పారదర్శకమైన రీతిలో సాగుభూముల సర్వే కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సర్వే నిర్వహిస్తున్నట్లుగా స్పష్టం చేశారు. అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే నిర్వహించి రైతు భరోసా అర్హుల జాబితా చేపడుతారని వివరించారు. భూ భారతి పోర్టల్ సర్వే నెంబర్ల ఆధారంగా భూములను గుర్తించడం జరుగుతోందని పేర్కొన్నారు. గురువారం నుంచి ప్రారంభమైన సర్వే ఈ నెల 20 వరకు కొనసాగుతుందని వెల్లడించారు.



భైంసాలో సర్వే నిర్వహిస్తున్న డీఏవో

## భూ సరిహద్దులు చూపించాలని వినతి

లక్ష్మణచాంద, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పొట్టపెల్లి గ్రామ సమీపంలో గల డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక ఉన్న ప్రాంతంలో ప్రభుత్వ భూమి సరిహద్దులు గుర్తించాలని గ్రామస్తులంతా కలిసి తహసీల్దార్ జానకికి గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ ప్రాంతంలో ఏడుఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్లు రికార్డులో ఉండగా మోకా మీద ప్రస్తుతం రెండు ఎకరాలు మాత్రమే ఉందని మిగతా ఐదు ఎకరాల భూమిని సమీప రైతులు ఆక్రమించారని వివరించారు. సదరు రైతులపై చర్యలు తీసుకొని సరిహద్దులు గుర్తించాలని వారు కోరారు.

**15 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తాం...**

15 రోజుల్లో ఈ భూ సమస్యను పరిష్కరిస్తానని తహసీల్దార్ జానకి పొట్టపెల్లి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అధికారులతో సర్వే చేయించి సరైన సరిహద్దులను నిర్ణయిస్తామన్నారు. గ్రామస్తులు ఆందోళన చెందవద్దని సంయమనం పాటించాలన్నారు. కార్యక్రమంలో పొట్టపెల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## అయోడిన్ ప్రాధాన్యతపై కళాకారుల ప్రదర్శన




మునిపెల్లిలో అవగాహన కల్పిస్తున్న కళాబృందం

లక్ష్మణచాంద, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మునిపెల్లి, మల్లాపూర్, లక్ష్మణచాంద గ్రామాల్లో ఆశీర్వాద స్మార్ట్‌ఇండియా ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో అయోడిన్ ప్రాధాన్యతపై కళాకారులు తమ ప్రదర్శన ద్వారా గురువారం అవగాహన కల్పించారు. అయోడిన్‌లోపం వలన మందబుద్ధి ఏర్పడుతుందని, శారీరక ఎదుగుదల లోపిస్తుందని పాటల ద్వారా వివరించారు. ఆహారంలో అయోడిన్ సరైన మోతాదులో లేకపోవడం వల్ల గాయిటర్, థైరాయిడ్ వంటి రుగ్మతలు వస్తాయన్నారు. కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ మునగాల హాస్సేన్, ఔట్‌రీచ్ వర్కర్ గంగుల శివశంకర్, నిర్మల్ ఏఎంసీ వైస్‌చైర్మన్ ఈటెల శ్రీనివాస్, హెచ్‌ఈవో హరి కుమార్, ఆశా, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాళ్లు, ప్రజలు పాల్గొన్నారు.